తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 64 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ ఆదివారం 6-10-2024 వెల: 5/రూ -

# ఎన్‌కౌంటర్ మృతుల్లో 13 మంది మహిళా నక్సల్స్



- మొత్తం 31మంది మావోయిస్టుల మృతి
- దంతెవాడకు మృతదేహాలు.. 15 గుర్తింపు
- మృతుల్లో తెలంగాణ వారు లేరు: బస్తర్ ఐజీ
- మావోయిస్టుల చూపు తెలంగాణ వైపు..
- వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో యోచన

2లో

వరంగల్: ఛత్తీస్‌గఢ్ అడవులు ఇక తమకు ఎంతమాత్రం సురక్షితం కాదని మావోయిస్టులు భావిస్తున్నారా? ఇరవై ఏళ్లుగా దండకారణ్యం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మావోయిస్టులు అక్కడే ఉంటే క్యాడర్‌ను మరింతగా నష్టపోతామనే అంచనానికొచ్చేశారా? ప్రస్తుతం వారు తెలంగాణ వైపు చూస్తున్నారా? కొన్నాళ్లుగా దండకారణ్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టడం.. పలు విభాగాలకు చెందిన కేంద్ర బలగాలతో విరామం లేకుండా కూంబింగ్ నిర్వహిస్తుండటం.. తరచూ భారీ ఎన్‌కౌంటర్లు జరుగుతుండటం.. పెద్ద ఎత్తున ఉద్యమకారులను కోల్పోతుండటంతో మావోయిస్టులు పునరాలోచనలో పడ్డట్టు సమాచారం. అప్పటి సీపీఐ (ఎంఎల్) పీపుల్స్‌వార్ నక్సల్స్ గ్రూపు తన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో



## హరియాణా హస్తానిదే!

- అన్ని ఎగ్జిట్ పోల్స్‌లో సంపూర్ణ ఆధిక్యం
- హ్యాట్రిక్ వేటలోని బీజేపీకి చుక్కెదురు
- జమ్మూ-కశ్మీర్‌లో హంగ్.. బీజేపీకి 27
- ఎన్సీ- కాంగ్రెస్ కూటమి వైపే మొగ్గు..!
- 8న రెండు రాష్ట్రాల్లోనూ ఓట్ల లెక్కింపు
- హరియాణాలో 61.19 శాతం పోలింగ్

2లో



## రుణమాఫీకి తెలంగాణ రైతుల ఎదురుచూపు

- బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్
- మహారాష్ట్రలో ప్రధాని మోదీ విమర్శ

ముంబై: తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ బూటకపు

2లో


## కొండా సురేఖకి అండగా ఉన్నాం

ఈసారి మహిళా సంఘాల సభ్యులకే బతుకమ్మ చీరలు: పొన్నం



## ఢిల్లీకి డబ్బుల మూటలకే మూసీ

- మూసీ గబ్బంతా సీఎం, మంత్రుల నోట్లోనే
- సుందరీకరణ పేరిట పక్కాగా లూటిఫికేషన్
- రైతుల శక్తి ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఎంత?
- దేవుళ్లందరిపైనా ఒట్టేసి మోసం చేసిండు
- రుణమాఫీ, రైతుభరోసా ఎగ్గొట్టిన ఘనుడు
- మోదీనే ఎదిరించినం.. చిట్టినాయుడోలెక్కా?
- కందుకూరు రైతు ధర్నాలో కేటీఆర్ నిప్పులు



2లో

హైదరాబాద్: 'కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపేందుకే మూసీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చిండ్రు.. ఇది బ్యూటిఫికేషన్ ప్రాజె క్టు కాదు..పక్కా లూటిఫికేషన్ ప్రాజెక్టు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేతల నోళ్లలోనే ఉన్నది' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'ప్రమాణస్వీకారం చేసి న వెంటనే డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తానని, ఆ ఫైల్‌పైనే మొదటి సంతకం చేస్తానని గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి, అధికారం చేపట్టి పదినెలలైనా నెరవేర్చకుండా మోసం చేస్తున్నడు..'

## వన్ స్టేట్.. వన్ కార్డు

- కుటుంబానికంతటికీ ఒకే ఐడీ నంబర్
- సభ్యులకు వేర్వేరుగా సంఖ్యలు
- నగరంలోని 24 నియోజకవర్గాల్లో..
- డిజిటల్ ఫ్యామిలీ కార్డుల జారీకి పైలట్ సర్వే




2లో



## తిరుమలలో విఐపి సంస్కృతి తగ్గాలి

- విఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి
- ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలి
- కొండల్లో అటవీప్రాంత విస్తీరణం పెరిగేలా చేయండి

తిరుమల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

తిరుమల: తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు.

2లో

# కొండా సురేఖకి అండగా ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ తాను అన్న మాటలను ఉపసంహరించుకున్న తరువాత కూడా చర్చ కొనసాగించడం అనవసరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నా రు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడి యాతో చిట్‌చాట్ చేస్తూ పలు అంశాలపై స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకోవాలని నాగార్జున ఫ్యామిలీ కోరిన మేర కు మంత్రి వెంటనే స్పందించి తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్ర కటించారని గుర్తు చేశారు. ఆ అంశం అంతటి తో ముగిసిపోయిందని, పీసీసీ అధ్యక్షుడు కూ డా సమస్య సద్దుమణిగిందని చెప్పిన తరు వాత కూడా మాట్లాడటం శోచనీయమని అ న్నారు. కొండా సురేఖ ఇబ్బంది పడ్డప్పుడు మాట్లాడనోళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు.

సురేఖ ఒంటరి కాదని, బలహీ న వర్గాల మంత్రికి తామంతా అండగా ఉన్నా మని అన్నారు. కేంద్రం నుంచి పైసా తేలేని వారు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, బాధ్యత గల ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సంవత్స రం మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే బ తుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటికే బతుకమ్మ చీరలకు రూ. 150 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. విద్యార్థి సంఘం నాయకుడిగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల సమస్యలపై సీఎం, డిప్యూటీ సీఎంతో చర్చించానని, వారు సానుకూలంగా స్పందించారని పొన్నం వెల్లడించారు.

# రుణమాఫీకి తెలంగాణ రైతుల ఎదురుచూపు

(మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చిందని, ఈనాటికీ అక్కడ రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. కర్ణాటకలో బీజేపీ హయాంలో చేపట్టిన నీటిపారుదల పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. శనివారం మహారాష్ట్రలోని వాషిం జిల్లాలో వ్యవసాయ, పశు సంవర్థక శాఖకు సంబంధించి రూ.23,300కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఉద్దేశించిన సొమ్ములో అవినీతికి పాల్పడుతున్నాయని, రైతుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెసను 'అర్బన్ నక్సల్స్ ముఠా' నడుపుతోందని, ప్రజలు ఐక్యంగా ఉండి ఆ పార్టీ ప్రమాదకర ఎజెండాను తిప్పికొట్టాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం బంజారాలను వేధించిందని, బ్రిటీషర్లు దేశాన్ని వదిలివెళ్లిపోయిన తర్వాత ఆ వేధింపులను కాంగ్రెస్ కొనసాగించందన్నారు. బంజారాలను ప్రధాన స్రవంతిలోకిరాకుండా అడ్డుకుందన్నారు. వాషిం జిల్లాలోని పొహారాదేవి గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న బంజారా విరాసత్ మ్యూజియం భవిష్యత్తుతరాలకు బంజారా సమాజం గొప్ప సంస్కృతిని పరిచయం చేస్తుందన్నారు. ఆ గ్రామంలోని జగదాంబ మాత ఆలయాన్ని మోదీ సందర్శించి పూజలు చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావు మహారాజ్ సమాధులను సందర్శించి నివాళి అర్పించారు. కాగా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 18వ విడత కింద 9.5కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లను ప్రధాని బదిలీ చేశారు.

# ఎన్‌కౌంటర్ మృతుల్లో 13 మంది మహిళా నక్సల్స్

దేశంలో బలమైన నక్సల్స్ ఉద్యమాన్ని నడుపుతున్న మరో రెండు విప్లవ సంఘాలైన మావోయిస్టు, కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీ), సీపీఐ (ఎంఎల్) నక్సల్బరీ గ్రూపులతో విలీనమై సెప్టెంబరు 21, 2004లో సీపీఐ (మావోయిస్టు)గా ఏర్పడింది. ఉమ్మడి ఏపీలో బలమైన శక్తిగా ఉన్న పీపుల్స్‌వార్ మావోయిస్టు పార్టీగా మారటంతో అప్పటి వైఎస ప్రభుత్వం నక్సలైట్లపై ఉక్కుపాదం మోపింది. ఫలితంగా అప్పట్లోనే మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు మకాం మార్చారు. ఈ క్రమంలో సెప్టెంబరు 21వ తేదీ నుంచి అక్టోబరు 30వ తేదీ వరకు 20 ఏళ్ల వార్షికోత్సవాలను మావోయిస్టులు జరుపుకొంటున్న నేపథ్యంలో శుక్రవారం ఆ పార్టీకి అత్యంత భారీ ఎదురుదెబ్బ తగిలింది.నారాయణ్‌పూర్-దంతేవాడ అడవుల్లో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఇది మావోయిస్టు పార్టీకి ఆవిర్భావ ఉత్సవాల వేళ భారీ షాక్‌గా భావిస్తున్నారు. ఇటీవల పలు ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు పార్టీ పెద్ద సంఖ్యలో కేడర్‌ను కోల్పోయింది. కారణం.. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చాక ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా పలు ఆపరేషన్లు మొదలు పెట్టారు. వీటిలో ప్రధానంగా ఆపరేషన్ ప్రహార్, ఆపరేషన్ కగార్‌లతో కేంద్ర బలగాలు దండకారణ్యంలో మావోయిస్టులపై విరుచుకుపడుతున్నాయి. 2024 జనవరి నుంచి జూలై వరకే పోలీసు దాడుల్లో 171 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ 20ఏళ్లలో పోలీసు దాడుల్లో 5,285 మంది మావోయిస్టులు చనిపోయినట్లు అంచనా. మూడున్నరేళ్లలో 475 మందిని కోల్పోయినట్లుగా మావోయిస్టులు పేర్కొంటున్నారు. దండకారణ్యంలో దశాబ్దకాలంగా ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితుల్లో తిరిగి పుంజుకునేందుకు మావోయిస్టులు తెలంగాణ వైపు అడుగులు వేస్తున్నారని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఉద్యమం బలహీన పడక ముందే తెలంగాణలో బలమైన స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలని మావోయిస్టులు భావిస్తున్నారనే చర్చ జరుగుతోంది. కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెంలో గత సెప్టెంబరు 5న జరిగిన ఎన్‌కౌంటర్‌లో లచ్చన్న దళానికి చెందిన ఆరుగురు మావోయస్టులు మృతిచెందారు. అంతకుముందు.. వంటపాత్రలు లభ్యమయ్యాయి. ఈ పరిణామాల ద్వారా ఛత్తీసగఢ్ నుంచి మావోయిస్టుల రాక మొదలైందని భావిస్తున్నారు. కాగా ఇప్పటికే తెలంగాణ స్థావరాలపై పూర్తి స్థాయిలో పట్టున్న ఐదుగురు అగ్రనేతలకే మావోయిస్టుల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను పార్టీ అప్పగించిందనే చర్చ జరుగుతోంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్‌కు కీలక బాధ్యతలు అప్పగించారని తెలుస్తోంది. బీకేఏఎసఆర్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, జేఎండబ్ల్యూపీ డివిజన్ కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్, ఏవోబీ కార్యదర్శి గాజర్ల గణేశ్ అలియాస్ ఆజాద్, కేంద్ర కమిటీ సభ్యులు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్‌కు సరిహద్దు పరిస్థితులపై పూర్తి స్థాయి అవగాహన ఉండటంతో వీరిపైనే తెలంగాణలో ఉద్యమ విస్తరణ బా?ధ్యతలను పార్టీ ఉంచినట్లు సమాచారం.

# వన్ స్టేట్.. వన్ కార్డు

(మొదటి పేజీ తరువాయి)




హైదరాబాద్: ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టులో భాగంగా గ్రేటర్ నగరంలోని 24 నియోజకవర్గాల్లోని ఒక్కో కాలనీలోనూ సర్వే జరుగుతోంది. ఇంతకీ ఈ డిజిటల్ ఫ్యామిలీ కార్డు కోసం జరుపుతున్న సర్వేలో ఏమేం సేకరిస్తారు? దీని వల్ల ప్రయోజనమేమిటి? తదితర అంశాలు ఇలా ఉన్నాయి.. ప్రస్తుతం వ్యక్తిగత గుర్తింపుగా ఎక్కడైనా ఆధార్‌ను అంగీకరిస్తున్నారు. కానీ ఒక కుటుంబాన్ని గుర్తించేందుకు ఎలాంటి కార్డులు లేవు. ఈ ఫ్యామిలీ కార్డుల ద్వారా కుటుంబాన్ని గుర్తించవచ్చు. అంటే రాష్ట్రంలో ఒక కుటుంబాన్ని గుర్తించేందుకు 'వన్ స్టేట్%-% వన్ కార్డ్'గా ఈ కార్డు ఉపకరిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ఇలాంటి కార్డులున్నాయి. రాజస్థాన్‌లో జన్ ఆధార్ స్కీమ్ కింద 10 అంకెలతో కూడిన ఫ్యామిలీ ఐడీలు, 11 అంకెలతో కూడిన వ్యక్తిగత ఐడీలు ఇచ్చారు. హరియాణాలో పరివార్ పెహచాన్ పాత్ర (పీపీపీ) కింద 8 అంకెలతో కూడిన ఫ్యామిలీ ఐడీ కార్డులిచ్చారు. కర్ణాటకలో 12 అంకెలతో కూడిన 'కుటుంబ' ఐడీలను జారీ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో 12 అంకెలతో కూడిన డిజిట్ ఫ్యామిలీ కార్డును వినియోగిస్తున్నారు. అక్కడ రేషన్‌కార్డుగా దాన్నే వినియోగిస్తున్నారు. తెలంగాణలో కుటుంబాన్ని ఒక యూనిట్‌గా గుర్తించేందుకు ఫ్యామిలీకార్డు ఉపకరిస్తుంది. కుటుంబంలోని అందరికీ ఒకే ఐడీ నంబర్ ఉండటంతో పాటు కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా వేర్వేరు ఐడీలిస్తారు. కుటుంబాల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా దేశంలోని అందరికీ ఆధార్ కార్డులిచ్చినట్లే రాష్ట్రంలోని అందరికీ ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులిస్తారు. కుటుంబంలోని మహిళల్లో పెద్ద వారిని కుటుంబ పెద్ద(హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ)గా గుర్తిస్తారు. వ్యక్తిగత ఐడీలు జారీ అయ్యాక మారవు. శాశ్వతంగా అవే ఉంటాయి. కుటుంబంలోని కుమారుల పెళ్లిళ్లు జరిగి కోడళ్లు వస్తే కుటుంబంలో కొత్త సభ్యులుగా చేర్చేందుకు, మరణించిన వారిని తొలగించేందుకు వీలుంటుంది. అంతేకాకుండా ఉమ్మడి కుటుంబం చిన్న కుటుంబాలుగా విడిపోతే కొత్త కుటుంబంగా అప్‌డేట్ చేసే అవకాశం ఉంటుంది. సాధ్యమైనంత వరకు కుటుంబం మొత్తం కలిసి ఉన్న ఫొటో తీసుకుంటారు. నగరంలో 8వ తేదీ వరకు సర్వే జరిపి, 9న స్క్రూటినీ చేసి 10 తేదీన ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు. ప్రస్తుతం ఒక కుటుంబంలోని వారు వివిధ పథకాల కింద వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నప్పటికీ ఆ వివరాలు ఒకే చోట లేవు. ఈ డిజిటల్ కార్డులు వచ్చాక అన్ని వివరాలు ఒక్క మౌజ్ క్లిక్‌తో తెలియనున్నాయి. ప్రభుత్వానికి చెందిన 30 శాఖల సమాచారం సంబంధిత శాఖల ఉంది తప్ప ఒకదానికొకటి అనుసంధానంగా లేవు. కొత్త కార్డుల వల్ల ప్రజలకెదురవుతున్న ఇబ్బందులు తప్పుతాయని, ఈ కార్డుల పైలట్ ప్రాజెక్ట్ పనుల ప్రారంకోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, సీఎం రిలీఫ్‌ఫండ్‌తో సహ ఒక కుటుంబం ఏ పథకాలు వినియోగించుకుంటుందో తెలుస్తుందన్నారు. అంతేకాదు.. హెల్త్ ప్రొఫైల్‌లో భాగంగా గతంలో చేయించుకున్న ఆరోగ్యపరీక్షల వంటి వివరాలు కూడా ఉండటం వల్ల మరోసారి ఆరోగ్య పరీక్షల కోసం ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు.

# తిరుమలలో విఐపి సంస్కృతి తగ్గాలి

(మొదటి పేజీ తరువాయి)

తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతిలో ప్రశాతంతకు భంగం కలగకూడదు తేల్చి

# హరియాణా హస్తానిదే!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: హ్యాట్రిక్ సాధించాలనే బీజేపీ లక్ష్యానికి గండి.. పదేళ్ల తర్వాత కాంగ్రెసకు పట్టం..! హరియాణా హస్తం పార్టీదే..! రాష్ట్ర హోదా రద్దు తర్వాత ఎన్నికలు జరిగిన జమ్ము-కశ్మీర్‌లోనూ కమలానికి చేదు ఫలితమే..! ఇక్కడ హంగ్..! నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ)-కాంగ్రెస్ కూటమిదే పైచేయి..! ఇదీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాల సారాంశం. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి భంగపాటు తప్పదని పేర్కొన్నాయి. శనివారం సాయంత్రం హరియాణాలో పోలింగ్ పూర్తయిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. 90 సీట్లున్న ఈ రాష్ట్రంలో ఒకే దశలో పోలింగ్ చేపట్టారు. సాయంత్రం 6 గంటల వరకు 61.19 శాతం ఓటింగ్ నమోదైంది. పూర్తి వివరాలు వచ్చిన అనంతరం శాతం ఇంకా పెరిగే అవకాశం ఉంది. 2019 ఎన్నికల్లో హరియాణాలో 68 శాతం పోలింగ్ నమోదైంది. దీనితోపాటు జమ్ముకశ్మీర్‌లోనూ 8వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఇక బీజేపీ-కాంగ్రెస్ ముఖాముఖి తలపడిన హరియాణాలో కాంగ్రెసకే ఆధిక్యం దక్కనున్నట్లు మొత్తం 8 ఎగ్జిట్ పోల్స్‌లోనూ తేలింది. వరుసగా రెండుసార్లు హరియాణాలో అధికారం చేపట్టిన కమలానికి ఈ సారి గెలుపు అందని ద్రాక్షనే అని స్పష్టం చేశాయి. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం కాంగ్రెసకు 45 శాతం, బీజేపీకి 38, ఐఎన్‌ఎల్‌డీ, బీఎస్పీ కూటమికి 5.2, ఆప్‌నకు 1 శాతం, జేజేపీకి 1 శాతంలోపు ఇతరులకు 10 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. మొత్తం 7 ఎగ్జిట్ పోల్స్‌కు గాను సగటున కాంగ్రెస్ 55 సీట్లు రానున్నాయి. మెజారిటీ మార్క్ 46 కంటే ఇవి 9 అధికం. హరియాణా సీఎంగా సీఎల్పీ నాయకుడు భూపీందర్‌కు 39%, కాంగ్రెస్ ఎంపీ కుమారీ షెల్జాకు 10%, సిట్టింగ్ బీజేపీ సీఎం సైనీకి 28%, కేంద్ర మంత్రి ఖట్టర్‌కు 6% మంది మద్దతిస్తున్నారని పీపుల్స్‌పల్స్ వెల్లడించింది. ఓటర్లు స్థానిక అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారని, మోదీ ప్రభావం కనిపించలేదని తెలిపింది. రైతు ఉద్యమాలు, అగ్నివీర్, రెజర్ల ఆందోళనలు బీజేపీకి ప్రతికూలంగా మారినట్లు పేర్కొంది. కాగా, కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలుస్తుండడంతో సీఎం పదవికి షెల్జా, సూర్జేవాలా, భూపిందర్ వర్గాల మధ్య పోటీ పెరిగింది. కశ్మీర్‌లో మాజీ సీఎం, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లాకు 28% ప్రజలు మద్దతిచ్చారని పీపుల్స్ పల్స్ తెలిపింది. 90 సీట్లున్న కశ్మీర్‌లో హంగ్ తప్పదని, బీజేపీకి సగటున 27 సీట్లే వస్తాయని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఎన్సీ 29, కాంగ్రెస్ 14, బీజేపీ 24%, పీడీపీ 16%, ఏఐపీ 5%, ఇతరులు 12% ఓట్లు దక్కించుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తెలిపింది. ఎన్సీ-కాంగ్రెస కూటమికి 43% ఓట్లు వస్తాయని అంచనా వేసింది.

# ఢిల్లీకి డబ్బుల మూటలకే మూసీ

(మొదటి పేజీ తరువాయి)

అంటూ నిప్పులు చెరిగారు. ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తానని, దొడ్డు వడ్లు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తానని బోగస్ మాటలు చెప్పిండని మండిపడ్డారు. రైతులు తలుచుకుంటే ఈ రేవంత్‌రెడ్డి ఉంటడా? అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'ప్రధాని మోదీనే ఎదిరించిన మాకు ఈ చిట్టినాయుడు రేవంత్ ఓ లెక్కనా?' అని హెచ్చరించారు. శనివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు హాజరై రైతులనుద్దేశించి ప్రసంగించారు. 'మొన్నటి ఎన్నికల్లో ఓట్ల కోసం రుణమాఫీ చేస్తానని యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి, వరంగల్ భద్రకాళి అమ్మవారిపై ఒట్టేసి మాట తప్పి దేవుళ్లను కూడా మోసం చేసిన ఘనుడు మన చిట్టినాయుడు' అని దెప్పిపొడిచారు. అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయిన చందంగా రాష్ట్రంలో అన్ని వర్గాలను దగా చేస్తున్నడని విమర్శించారు. ఒకే ఇంట్లో ఇద్దరు ముసలోళ్లు, ఆడబిడ్డలకు కూడా నాలుగు వేల చొప్పున పింఛన్ ఇస్తానని చెప్పి నట్టేట ముంచాడని మండిపడ్డారు. రెండు వేలు అదనంగా ఇస్తానని జనవరి, ఆగస్టు రెండు నెలలు ఎగ్గొట్టాడని చెప్పారు. ఆరు గ్యారెంటీలను నూరు రోజుల్లో అమలు చేస్తానని చెప్పి 420 హామీలు ఇచ్చి మోసం చేసిండని దుయ్యబట్టారు. 'ఇప్పుడు ఆఖరి వంద రోజుల్లో అమలు చేసేలా ఉన్నట్టున్నడు..'అని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ పథకం తెచ్చి ఇండ్లు కట్టిస్తానని చెబితే నమ్మి అధికారం కట్టబెడితే, ఇప్పుడు కూలగొట్టుడే పనిగా పెట్టుకున్నాడని చురకలంటించారు. ఆడబిడ్డల పెండ్లిళ్లకు తులం బంగారం కోసం, ఆసరా పింఛన్ల పెంపునకు పైసల్లేవని చెప్తున్న ముఖ్యమంత్రి.. లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన ఎందుకు చేపడుతున్నాడో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపేందుకే ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చాడని ఆరోపించారు. మూసీ ప్రాజెక్టుతో ఎన్నెకరాలకు నీళ్లిస్తావో చెప్పాలని నిలదీశారు. చెరువులు, కుంటలు కాపాడతాననే నెపంతో హైడ్రాను తెచ్చి నగరజనాన్ని ఆగం చేస్తున్నాడని విమర్శించారు. హైడ్రాను అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ నేతలను బద్నాం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. సబితమ్మతో పాటు, వారి ముగ్గురు కొడుకులకు ఫాంహౌస్‌లు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నాడని మండిపడ్డారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఒంటెల కాపరి



హైదారాబాద్, (డైలీ రిపోర్ట్) , అక్టోబర్ 05 : సౌదీ ఎడారి నుంచి స్వదేశానికి చేరిన నిర్మల్ జిల్లావాసి కువైట్ – సౌదీ అరేబియా సరిహద్దుల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా కష్టాలు అనుభవించిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల రియాద్ నుంచి హైదరాబాద్ కు క్షేమంగా చేరుకున్నాడు. మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ లతో పాటు గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడు ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లాడు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. యజమాని హింసను తట్టుకోలేకపోతున్నాను, నిత్యం నరకం అనుభవిస్తున్నాను, ఎడారి నుంచి నన్ను రక్షించండి అంటూ రాథోడ్ నాందేవ్ ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తూ పంపిన ఒక సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు, అనిల్ ఈరవత్రి తో కలిసి కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని ఇండియన్ ఎంబసీలతో, అక్కడి సామాజిక సేవకులతో, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయము చేసి నాందేవ్ ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) బృందం కృషి అభినందనీయం.



## చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



శంకర్‌పల్లి: అక్టోబర్ 05: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను కళాశాల యాజమాన్యం శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు బతుకమ్మ ఆడి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ఆచార సాంప్రదాయానికి ప్రతీక అని కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి రెడ్డి, అధ్యాపకులు మల్లికార్జునరావు, యాదయ్య, శ్రీనివాస్, రవీందర్, శ్యామ్, సుమిత్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ,తాండూర్, పరిగి ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి , మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు.**





**చేవెళ్ల అక్టోబర్ 05:(డైలీ రిపోర్ట్):** మహనీయుల చిత్రపటాలకు పూల మాలలతో నివాళి అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు , శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు, ఎంఎల్ఏ లుఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన అతిథులు.

**చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ :** ఉపాధ్యాయులు భావితరాలకు బాటలు వేస్తారు. ప్రభుత్వ, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబుకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా గురువులకు నా సాష్టాంగ నమస్కారం. ఉపాధ్యాయుల సమాజానికి మార్గదర్శకులు.సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న ప్రాధాన్యత మరి ఎవరికీ ఉండదు. ప్రభుత్వ పాఠశాలలను చేసేందుకు కృషి చేస్తున్నాం. ప్రైవేట్ పాఠశాలలు ఎందుకు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయో అనే అంశాన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆలోచించాలి. రాష్ట్రం లో మరో నూతన విద్యా విధానం తెస్తాం. అందుకు క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తుంది.317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు దసరా లోపే మేలు జరుగుతుంది. ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలను కేటాయించే అంశం సిఎం కు నివేదిస్తాం.



## కాళోజి యూనివర్సిటీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన చేవెళ్ల విద్యార్థి

### సన్మానం చేసిన చేవెళ్ల న్యాయవాదులు

చేవెళ్ల అక్టోబర్ 05:(డైలీ రిపోర్ట్ ): మట్టిలో పుట్టిన మాణిక్యంలాగా పరిశుద్ధ కార్మికునిగా పనిచేస్తున్న వ్యక్తి కూతురు కాలోజీ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. చేవెళ్ల గ్రామంలో పారిశుద్ధ కార్యాలయంలో పనిచేసే కందవాడ సాయన్న కూతురు కందవాడ హిందు కాళోజి యూనివర్సిటీలో ఎంబిబిఎస్ లో ఫ్రీ సీటు సంపాదించింది. ఈ సందర్భంగా చేవెళ్ల లోని న్యాయవాదులు ఆమెకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా హిందు మాట్లాడుతూ పెద్ద కాలేజీలో సీటు రావడం చాలా సంతోషంగా ఉంది అని, నేను ఈ సీటు సంపాదించడానికి నా చదువుతోపాటు మా అమ్మ నాన్నల కృషి కూడా ఎంతో ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జనార్ధన్, రాజశేఖర్, కుమార్, రవీందర్,మల్లేష్,రవీందర్, సురేందర్,ఆనంద్ మరియు ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలు వసంత మృతి బాధాకరం...




అనంతగిరి,అక్టోబర్05 (డైలీ రిపోర్ట్): మండలం పరిధి లోని కిష్టాపురం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకురాలు ములకలపల్లి వసంత మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలోని వసంత దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసే నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,డేగ కొండయ్య,కిష్టాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కత్రం జ్ఞానేందర్ రెడ్డి,నాయకులు కత్రం నాగేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు,అంజి,గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అశోక్,గ్రామ పెద్దలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి సంతోషిమాత ఆలయంలో ఘనంగా చండీ హెూమం





శంకర్‌పల్లి: అక్టోబర్ 05: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సంతోష్ మాత ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన పూజారి రాజేశ్వర్ జోషి ఆధ్వర్యంలో చండీ హెూమం ఘనంగా జరిగింది. చండీ హెూమంలో ఎల్ఐసి ఏజెంట్ శ్రీధర్ శివాని, శ్రీనివాస్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.







# ఒడియాఫ్ చందా లో బతుకమ్మ పండుగ వేడుకలు

చంద్రపుర్,అక్టోబర్ 05:(డైలీ రిపోర్ట్ డెస్క్): మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా ఓడిఎఫ్ చందా లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ చందా జనరల్ మేనేజర్ బిజయ్ కుమార్ ,అనిత కుమారి జ్యోతిర్లింగాలను వెలిగించి బతుకమ్మ పండుగ వేడుకలు మొదలయ్యాయి.ఈ కార్యక్రమం లో బతుకమ్మ కమిటీ చైర్మెన్ గస్కంటి శ్రీహరి ఈ వేడుకలు నిర్వహించారు. కే. ప్రవీణ్ కుమార్ ,ప్రెసిడెంట్,సెక్రెటరీ డీ.వికాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు .





# బతుకమ్మ సంబరాల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 05:** సంగారెడ్డి జిల్లా సమైక్య ఆధ్వర్యంలో పాత డి ఆర్ డి ఏ కార్యాలయ ప్రాంగణము లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు , ఈ బతుకమ్మ వేడుకలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బతుకమ్మను ఎత్తుకొని, ప్రత్యేక పూజలు చేసి, బతుకమ్మ ఆడారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యం పెరుగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తికి ఎంతగానో ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని అన్నారు . ఇందులో భాగంగా గ్రామీణ మహిళలు ఆర్థికంగా ముందుకు రావాలని, ప్రభుత్వ పథకాల ఉపయోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించడంలో మహిళల భాగస్వామ్యం ఎంతగానో అవసరమని, దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళలు తమ సామర్థ్యాలను ఉపయోగించుకొని, స్వయం ఉపాధి కల్పించుకోవడానికి దిశానిర్దేశం చేయాలని అన్నారు. గ్రామాల్లోని మహిళా సంఘాలు మండల స్థాయిలో తమ స్వంత పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని, వీటికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆమె తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన చాలా ముఖ్యమని ఆమె అన్నారు . బతుకమ్మ వంటి పండుగలు మహిళా శక్తిని ప్రదర్శించడానికి, సామాజిక ఐక్యతను మరింతగా పెంపొందించడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తుందని, ఇది ఒక దశాబ్దకాలంగా ప్రత్యేక సంస్కృతిని కలిగిన పండుగగా నిలిచిందని ,బతుకమ్మను గొప్ప ఉత్సవంగా నిర్వహించడం ద్వారా మహిళలు, కుటుంబాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటును అందించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు .మహిళల కు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వివరాలను అందించారు. మహిళలు బతుకమ్మ వంటి పండుగల ద్వారా తమ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడమే కాకుండా, ఆర్థికంగా బలపడటానికి తగిన అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళల శక్తి ద్వారా సొసైటీలో మార్పు తీసుకురావచ్చు. తెలంగాణ మహిళా సంఘాలు, ఇతర ప్రాంతాల మహిళలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు . ప్రతీ గ్రామంలో పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేయడమే గాక, మహిళలు వాటి నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తారు. ఇది గ్రామీణ అభివృద్ధికి ముఖ్యమైన దిశగా పయనమౌతుందని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మహిళల సామర్థ్యాన్ని ప్రదర్శించే ఈ పండుగలో పాల్గొనడం తమకు చాల సంతోషంగా ఉందని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ వేడుకల్లో పి డి డి.ఆర్.డి.ఓ.జ్యోతి , ఏ పీ ఓ లు, జిల్లా మహిళా శక్తి సంఘ సభ్యులు , వివిధ మండలాల మహిళలు హాజరయ్యారు.



# సమన్వయం తో ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి : మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 5 (డైలీ రిపోర్ట్):** రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని వైద్యారో గ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం లో కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఏ -గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.2320, సాధారణ రకానికి రూ.2300 చొప్పున మద్దతు ధర చెల్లించడం తోపాటు సన్న రకానికి ప్రభుత్వం అదనంగా రూ.500 చొప్పున బోనస్ అందించనున్నదని తెలిపారు. జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి సన్నరకం ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సమన్వయం తో ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వోక్సన్ యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తు చనిపోయిన సంగమేశ్ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 05( డైలీ రిపోర్ట్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి మండలం కంకోల్ గ్రామానికి చెందిన సంగమేష్ వోక్సన్ యూనివర్సిటీ లో మృతి చెందిన ఘటనలో యాజమాన్యంతో చర్చించి సంగమేష్ భార్య బొబ్బిలిగామా జ్యోతి కి 18 లక్షల 50 వేల రూపాయలు, అతని తల్లి గారికి 4 లక్షల రూపాయల ఫిక్స్ డిపాజిట్ సర్టిఫికెట్లను అందజేశారు.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707